వినాయకచవితి కాలమ్ దాటని కథల పోటీలో
రు.75 రెండవ బహుమతి గెలుపొందినరచన

## నైజం

"అబ్బాయి గారూ..."

ఆ అపరిచితమైన పిలుపుకు అటు చూశాడు చంద్రం! పండ్ల దుకాణం షావుకారు. తననే పిలుస్తున్నాడు. వెళ్లాడు చంద్రం!

"నాన్నగారు పోయారంట కద బాబూ?"

"అవునండి. ఆరు రోజులైంది."

"అసలు జబ్బేమిటి?"

"ఏమీలేదు. గుండెలో నొప్పి వచ్చింది... హాస్పిటల్‌కు తీసుకు వెళ్లినా ప్రయోజనం లేకపోయింది..."

"పాపం! చిన్న వయసే! పిల్లలు కూడా చిన్నవారనుకుంటా. దగ్గర బంధువులు ఏమైనా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారా బాబూ?"

అడ్డంగా తలూపాడు చంద్రం.

"అంతేలే బాబు... వెధవది.. మానవ 'నైజమే' అంత! దేవుడి లాంటి మనిషి. ఎంత శాంతం! ఎంత గాంభీర్యం! ఆయన్ని చూస్తే చాలు... చేతులెత్తి దణ్ణం పెట్టాలన్పించేది... ప్చ్... నువ్వే పెద్దవాడివనుకుంటాను.. జాగ్రత్త బాబూ... ఇప్పుడు కుటుంబం అంతా నీ చేతుల్లో వుంది. బాధ్యతగా నెట్టుకు రావాలి..."

ఇటు పితృ వియోగంతో భవిష్యత్ కోసం, అటు చిన్న కర్మతోనే చేతులు దులుపుకుపోయిన బంధువుల నైజానికి అంతర్గతంగా మధన పడుతున్న చంద్రానికి, ఆ షావుకారు ఓదార్పు కొంత ప్రశాంతి నిచ్చింది. కృతజ్ఞతగా చూసి "వస్తానండీ" అంటూ బయలుదేరబోయిన చంద్రానికి

"బాబూ... నాన్నగారు ఎప్పుడూ ఈ కొట్టు దగ్గరికే వచ్చేవారు... నువ్వూ వస్తుండు. తెల్సినవాడివి... రేట్లు తగ్గించి ఇస్తుంటాను" అంటూ చేతులు నలుపుకుంటున్న షావుకారు నైజానికి నిస్తేజంగా చూస్తూ వెనుతిరిగాడు చంద్రం. -జ్యోతిప్రకాష్

వినాయకచవితి కాలమ్ దాటని కథల పోటీలో
రు. 50 మూడవ బహుమతి గెలుపొందిన రచన

## ఒక బాల్యంబు...

స్టాఫ్ రూమ్ కిటికీలో నుండి చూస్తున్న నాకు చింతచెట్టు క్రింద ఆడుకొనే పిల్లలు కన్పిస్తున్నారు. కొంతమంది చిన్న చిన్న రాళ్ళను తీసుకొని గురిచూసి పైకి విసురుతున్నారు. ఇంకొంతమంది చిన్న కర్ర తుంటలను విసురుతున్నారు. మరి కొంతమంది కొమ్మలను దిపుచ్చుకొని లేచిగురును కోసి నోట్లో వేసుకుంటున్నారు. కొందరు అడపాదడపా పడ్తున్న పాముగాయల కోసం పరుగుతీస్తున్నారు. వారి చర్యలను చూసి గడిచిపోయిన చిన్నతనపు జ్ఞాపకాలు గుర్తుకు రాగా— ఊహలెంత మధురంగా వుంటాయో అనుకున్నాను.

ఎవరో అరుస్తున్నారు. "ఒరేయ్! ఆ రాళ్ళు వచ్చి మీ నెత్తిన పడ్తాయ్రా, కర్ర ముక్కలు కళ్ళలో, నెత్తినా దిగబడతాయ్, లేండక్కడ నుండి" అని. నేను నా ఊహల్లోకి వెళ్ళిపోయాను.

చిన్నప్పుడు అదే పనిగా చింతకాయలు ఏరుకు తింటుంటే అమ్మ అనేది "చింతిత్తు కడుపులోకి పోయిందా! నీ కడుపులో చింతచెట్టు మొలుస్తుంది జాగ్రత్త" అని. దాంతో నేను ఊహా లోకంలోకి వెళ్ళేవాడిని. కడుపులో చెట్టు మొలుస్తుంది- నోట్లో నుండి, చెవుల్లో నుండి కొమ్మలొస్తాయి. పూలు పూస్తాయి- కాయలు కాస్తాయి- చక్కగా ఇలా చేతుల్తో కోసుకొని అలా నోట్లో వేసుకోవచ్చు- "ఏం చేస్తున్నావురా? స్కూలు టైమైంది" అన్న అమ్మ అరుపుతో ఈ లోకంలో పడేవాడ్ని.

Centre|Mark

అన్నయ్య కూడా ఇంతే. నాన్న ఇచ్చిన డబ్బులు తను వెంటనే కొనుక్కుని తినేవాడు. నా దగ్గరకు వచ్చి "ఒరేయ్ తమ్ముడూ- పావలా, అర్థా భూమిలో పాతిపెడ్తే చెట్లు మొలుస్తాయటరా! పావలా చెట్టుకి పావలాలూ, అర్థ రూపాయి చెట్టుకి అర్థలూ కాస్తాయ్రటా!" అని పురెక్కించేవాడు.

"అవును ఇంచక్కా ఎన్ని పావలాలో! ఎన్ని అర్థ రూపాయలో! నాన్న మరి ఇవ్వక్కరలేదు. కావాలంటే నాన్నకే ఇస్తాను" అనుకునేవాడ్ని. ఎవ్వరూ చూడకుండా ఇంటి వెనక సందులోకి వెళ్ళి గంటెతో గుంట తీసి పాతిపెట్టేవాడ్ని. రోజూ తప్పకుండా నీళ్ళు పోస్తుండేవాడ్ని. నాలుగైదు రోజుల తరువాత మళ్ళీ తవ్విచూస్తే డబ్బులెక్కడా కనిపించేవి కావు. "ఏమై నాయ్? మొలక లొస్తుంటే నేను అనవసరంగా తవ్వానేమో!" అని తెగ ఆలోచించేవాడ్ని. అన్నయ్య తన పని తాను కానిచ్చేవాడని తరువాత అర్థమైంది. ఇలా ఎన్ని సార్లో!

బెల్ మోగింది. ఈ లోకంలోకి వచ్చి పడ్డాను. గతించిన జ్ఞాపకాల చిరునవ్వుతో క్లాసు రూమ్‌లోకి అడుగు పెట్టాను. అక్కడ ప్రతి ఒక్క కుర్రాడిలో నేనే కనబడుతున్నాను.

-ఎల్. ఉమాజీ


# ఉచితం!

ఇంటికి తీసుకువెళ్ళండి
120 గ్రామ్‌ప్యాక్....
100 గ్రామ్ ధరకే!

20 గ్రామ్ తాజాదనమూ,
పరిమళమూ నిండిన
మీ అభిమాన
పాండ్స్
డ్రీమ్ ఫ్లవర్ టాల్క్




నరుకు వున్నంత వరకూ మాత్రమే నదుపాయం
(ఈ నదుపాయం లేకుండానూ ఈ ప్యాక్ లభిస్తుంది)

HTA 7324